

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 20 మే 2026 పేజీలు : 10

## కొనుగోలు కేంద్రాల్లో ఉన్నటువంటి ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది



- 41 కిలోల కంటే ఎక్కువ తూకం వేస్తే చర్యలు
- లోడింగ్, అన్ లోడింగ్ త్వరగా కావాలి సరిపడా ట్రక్ లు ఉన్నాయి మిల్ ల దగ్గర ఆలస్యం కావద్దు
- ప్రతీ కేందాన్ని పర్యవేక్షించండి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

3

## అప్రమత్తతతోనే అక్రమాలకు అడ్డుకట్ట!




బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు నర్సాపూర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## రైతులు నష్టపోవద్దు

- ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకోవాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- సిద్దిపేట జిల్లా చుంచనకోటలో ఎమ్మెల్యేకు తమగోడు చెప్పుకొన్న రైతులు



## వారసత్వ సంపద కాపాడడం ప్రతి ఒక్కరి భాధ్యత



3

చారిత్రక సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగామెదక్ జిల్లాకు వేల ఏళ్ల చరిత్ర, అపారమైన సంస్కృతి, సంప్రదా యాలు, కళలు, ఆచారాలు గొప్ప గుర్తింపు ఉందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మంగళ వారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చరిత్ర, సంస్కృతి, సాంప్రదా యాలను, వారసత్వ సంపదను కాపాడుకో వాలనీ సిఎస్ ఐ పాఠశాలలోని ఆడిటోరి యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడు తూ...పూర్వీకులు నిర్మించిన దేవాలయాలు, కోటలు,మసీదులు, పురాతన కట్టడాలు, జానపద కళలు, భాషలు, సాహిత్యం, సంప్ర దాయ పండుగలు మన చారిత్రక మరియు సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలుగా నిలు స్తున్నా యన్నారు.

# ఉస్మాన్‌నగర్ కేజీబీవీలో రూ. 60 లక్షలతో అదనపు గదుల నిర్మాణం

**శంకుస్థాపన చేసిన మంత్రి డా. జి. వివేక్, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**రామచంద్రాపురం (మే19 (ప్రజాజ్యోతి):** రామచంద్రాపురం మండలం ఉస్మాన్‌నగర్‌లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (ఖ+దీఎ) మౌలిక వసతుల కల్పన దిశగా మరో కీలక అడుగు పడింది. పాఠశాలలో విద్యార్థినుల సౌకర్యార్థం రూ. 60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి మంగళవారం ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ అధికారిక కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖ రాజకీయ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో పాటు శాసన మండలి సభ్యులు (మీజ)అంజిరెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని పనులను ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యాలయంలో మౌలిక వసతుల పెంపుదలపై హర్షం వ్యక్తం చేశారు.


**విద్యారంగంలో అద్భుతమైన మార్పులు:**

మంత్రి వివేక్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి డా. జి. వివేక్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తోందని వివరించారు. పేద, మధ్యతరగతి బాలికలకు నాణ్యమైన విద్యను అందించే కేజీబీవీ పాఠశాలల్లో ఎలాంటి వసతుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ అదనపు గదుల నిర్మాణం ద్వారా విద్యార్థినులకు మరింత అనుకూలమైన వాతావరణం లభిస్తుందన్నారు.

**నియోజకవర్గ ప్రగతికి ప్రాధాన్యత:**

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. రూ. 60 లక్షల నిధులతో చేపట్టే ఈ పనులను అధికారులు, కాంట్రాక్టర్లు ఎక్కడా నాణ్యత లోపించకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో షెడ్యూల్ చేసిన పలు సంక్షేమ, ప్రగతి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంత్రి మరియు ఇతర ప్రజా ప్రతినిధులు ఇక్కడి నుండి పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, కాంగ్రెస్ శ్రేణులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామైక్య సంఘాల రికార్డుల గణాంకన అడిట్ షురూ.



**కల్హేర్. 19. మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం బాహ్య ఆడిటింగ్ (ఎక్స్ టర్నల్) నిర్వహించారు. మండలం పరిధిలో మండల సమాఖ్య తో పాటు 17 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆడిటర్ గణేష్ డి. ఎం. జి.నారా నరసప్ప సంఘాల లావాదేవీలు, నిధుల ఖర్చుల వివరాలు, వాటి రసీదులు తదితర రికార్డులను తనిఖీ చేసి ఆడిటింగ్ జరిపారు. అనంతరం మండల కల్హేర్ ఏ.పీ. ఎం. వంశీకృష్ణతో సమావేశమై సమీక్షించారు. కార్యక్రమంలో సీసీలు సిబ్బంది తదితరులు పాలొగొన్నారు.

## అల్ ఇండియా మెడికల్ స్ట్రైక్. బంద్ కు పిలుపు.ఐఓసీడ్.



**కల్హేర్. 19.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఉన్న మెడికల్ షాప్స్ మందుల దుకాణంలో ఒక్కరోజు సమ్మె నిర్వహించడానికి పిలుపు ఇవ్వడం జరిగిందని మండల శాఖ నిర్వాహకుడు బి. విఠల్ తెలిపారు. ఆన్లైన్ మెడిసిన్ అమ్మకాలకు వ్యతిరేకంగా రేపు 20/05/2026. మెడికల్ షాప్స్ ముందస్తుగా కల్హేర్ తహసిల్దార్ గారి కార్యాలయంలో ఉప తహసీల్దార్ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఏ రవి గౌడ్ కి కూడా వినతి పత్రం సమర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఈసీ మెంబెర్ విట్టల్ డ పుండరీకం .హన్మాడ్లు . శ్రీనివాస్ .పండరి .మాచెందర్ రవి .కెమిస్ట్ సోదరులు పాల్గొనడం జరిగింది.. రోగులకు కలిగే సౌకర్యంపై కొంత చింతన ఉంది కానీ ఆన్లైన్ వలన జరిగిన నష్టాలను గురించి గమనించగలరని రోగులకు విజ్ఞప్తి చేశారు.

# నారాయణఖేడ్ ఎంఈవో విశ్వనాథ్‌పై చర్యలు తీసుకోవాలి

**- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిందిదొడ్డి సతీష్**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, మే 19:** నారాయణఖేడ్‌లో ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఎంఈవో విశ్వనాథ్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓ వెంకటేశ్వర్లుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ.. నారాయణఖేడ్ మండల కేంద్రంలో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని ఆరోపించారు. విద్యార్థులకు కనీసం ఆడుకోవడానికి ఆట స్థలం కూడా లేకపోవడంతో పాటు, సరైన అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేకుండా ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వారితోనే పాఠాలు చెప్పిస్తున్నారని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యాలకు గవర్నింగ్ బాడీ గురించి కూడా సరైన అవగాహన లేదని, అలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. నారాయణఖేడ్ లో వసూలు చేస్తున్న ఫీజులు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కూడా లేవని మండిపడ్డారు. అదేవిధంగా, కొన్ని పాఠశాలలు కమర్షియల్ భవనాల్లో నడుస్తున్నప్పటికీ, స్థానిక ఎంఈవో విశ్వనాథ్ మాత్రం నాకేమీ తెలియదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు జోక్యం చేసుకొని, ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఎంఈవో విశ్వనాథ్‌పై చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వాణి, జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న జాబ్ మేళా






ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ యువత జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీన ఉదయం 10:30 గంటలకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని వెలుగు ఆఫీస్ సమీపంలో గల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ సంస్థ ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కు చెందిన లైఫ్ మిత్ర పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థు లకు కంపెనీ ద్వారా ఆకర్షణీయమైన కమిషన్ ఆధారిత వేతనం అందజేయ నున్నట్లు తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువత తమ బయోడేటా, విద్యార్హతల ధ్రువపత్రాలు మరియు ఆధార్ కార్డు ప్రతు లతో నేరుగా హాజరు కావాలని సూచిం చారు. మరిన్ని వివరాలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఫోన్ నంబర్ 08455-271010 ను సంప్రదించవచ్చని తెలిపారు.

# వారసత్వ సంపద కాపాడడం ప్రతి ఒక్కరి భాధ్యత







**ఘనమైన చరిత్ర కల్గిన మెదక్ జిల్లాను**
**టూరిస్ట్ హబ్ గా తీర్చిదిద్దాలి**
**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

మెదక్ (ప్రజాజ్యోతి) మే 19 : చారిత్రక సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగామెదక్ జిల్లాకు వేల ఏళ్ల చరిత్ర, అపారమైన సంస్కృతి, సంప్రదా యాలు, కళలు, ఆచారాలు గొప్ప గుర్తింపు ఉందని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మంగళ వారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చరిత్ర, సంస్కృతి, సాంప్రదా యాలను, వారసత్వ సంపదను కాపాడుకో వాలనీ సిఎస్ ఐ పాఠశాలలోని ఆడిటోరి యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడు తూ...పూర్వీకులు నిర్మించిన దేవాలయాలు, కోటలు,మసీదులు, పురాతన కట్టడాలు, జానపద కళలు, భాషలు, సాహిత్యం, సంప్ర దాయ పండుగలు మన చారిత్రక మరియు సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలుగా నిలు స్తున్నా యన్నారు. వారసత్వాన్ని కాపాడు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చరిత్ర అనేది కేవలం గతాన్ని గుర్తుచేసేది మాత్రమే కాదు, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం కూడా. మన పూర్వీకుల త్యాగా లు, సంస్కృతి, సంప్రదా యాలు, జీవన విధా నం, కళా వైభవం సమాజ అభివృద్ధికి పునాది వంటివని తెలిపారు. మన సంస్కృ తికి ప్రత్యేక గుర్తింపు ఉండటానికి మన పురాతన సంపద, వైవిధ్యభరితమైన సంప్రదాయాలే కారణమని వివరించారు. మునిపల్ ఛైర్పర్సన్ కనుగుల రాధిక భూపతి రాజ్ మాట్లాడుతూ.. యువత తమ సంస్కృతి, చరిత్ర పట్ల అవగాహన పెంచుకొని వాటి పరిరక్షణలో ముందు డాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో చారిత్రక వారసత్వంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మాట్లా డుతూ. పురాతన దేవాలయాలు, శిల్పాలు, చారిత్రక కట్టడాలను రక్షించే దుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. పర్యాటక అభివృద్ధితో పాటు చారిత్రక



ప్రాంతాల పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. చారిత్రక సంపదను కాపాడ ితేనే భవిష్యత్ తరాలకు మన గొప్ప సంస్కృతి అందుతుందని తెలిపారు. మన సంస్కృతి మన ఆత్మగౌరవానికి ప్రతీక అని, భాష, సాహిత్యం, కళలు, సంప్రదాయాలు నిలిచి ఉంటేనే సమాజం బలంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో స్థానిక చరిత్ర, పురాతన సంపద, కళలను ప్రోత్సహిం చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచం ద్రరాజు, కవులు, రచయితలు, ఉపాధ్యాయులు, పౌరు లు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లిటిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరిన యువత: కవిత సమక్షంలో కండువా కప్పుకున్న 50 మందిలి



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, టీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత ఆశయాల సాధనలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో యువత పెద్ద ఎత్తున టీఆర్ఎస్ పార్టీలో చేరారు. సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన దాదాపు 50 మంది యువకులు గురువారం హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సంగారెడ్డి టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కులబ్కూర్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. దయాకర్ రెడ్డి నేతృత్వంలో తరలివచ్చిన యువతకు కల్వకుంట్ల కవిత గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం కవిత చేస్తున్న కృషి తమను ఎంతగానో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా నడుచు కుంటూ, పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు అంకితమవుతామని యువత స్పష్టం చేసింది.సంగారెడ్డి నాయకుడు కులబ్కూర్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ..."తెలంగాణ రాష్ట్ర ప్రగతి కేవలం టీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని యువత నమ్ముతోంది. కవిత గారి నాయకత్వంపై నమ్మకంతో సంగారెడ్డి నుంచి ఇంతమంది యువతీయువకులు తరలివచ్చి పార్టీలో చేరడం శుభపరిణామం. రాబోయే రోజుల్లో యువతకు పార్టీలో సముచిత స్థానం, తగిన గుర్తింపు ఉంటాయి."ఈ చేరికల కార్యక్రమంలో సంగారెడ్డికి చెందిన పలువురు ముఖ్య నాయకులు బాలయ్య (సంగారెడ్డి మాజీ జడ్పీ చైర్మన్) గోపాల్ రెడ్డి (కేడీఆర్ యువసేన నాయకులు) ప లువురు పార్టీ ముఖ్య కార్యకర్తలు యువత ఇంత పెద్ద ఎత్తున పార్టీలో చేరడంతో రాబోయే రోజుల్లో సంగారెడ్డి నియోజకవర్గంలో టీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం కానుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## లఆటో బోర్లాపడి

## సెక్యూరిటీ గార్డు మృతి

నర్సాపూర్, మే 19 (ప్రజాజ్యోతి) ఆటో డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ ప్రాణం బలైంది. నర్సాపూర్ అర్బన్ పార్క్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రుస్తుంపేట్‌కు చెందిన సెక్యూరిటీ గార్డు దుందు కుమార్ స్వామి (55) మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. కుమార్ స్వామి రోజు మాదిరిగానే బొంతపల్లిలోని కంపెనీకి వెళ్లేందుకు ఆటో ఎక్కాడు. అర్బన్ పార్క్ వద్దకు రాగానే డ్రైవర్ అకస్మాత్తుగా ఆటో నిలిపివేయడంతో, వెనుక నుంచి వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొని ఆటో బోర్లా పడింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలైన కుమార్ స్వామిని నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి, అపై మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరాలు వెల్లడించారు.

# 'అమ్మ' ఆసుపత్రి వైద్యుడి నిర్లక్ష్యానికి పసిప్రాణం బలి!







**చికిత్స వికటించి ఎనిమిది నెలల బాలుడు మృతి**

**పసివాడి ప్రాణానికి 2.50 లక్షల వెలకట్టిన వైనం..!**

**నర్సాపూర్, మే 19 (ప్రజాజ్యోతి)** రోగుల ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులే యమకింకరులైతే.. నమ్మకంతో వెళ్లిన రోగులకు మృత్యువే శరణ్యమవుతుంది. నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని 'అమ్మ నర్సింగ్ హోమ్'లో సరిగ్గా ఇదే దారుణం జరిగింది. వైద్యుల ఘోర నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం ఎనిమిది నెలల పసికందు ప్రాణాన్ని బలితీసుకుంది. తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఆసుపత్రి యాజమాన్యం ఆడిన డ్రామా, ఆపై పసివాడి ప్రాణానికి వెలకట్టిన తీరు మానవత్వానికే మచ్చగా నిలిచింది.

**జ్వరం అని వస్తే.. శవంగా మార్చారు!**

బాధితుల కథనం ప్రకారం.. నర్సాపూర్ మండలం జక్కపల్లి గ్రామానికి చెందిన మన్నే ఆంజనేయులు, మంజుల దంపతుల కుమారుడు మనివర్ధన్ (8 నెలలు)కు జ్వరం రావడంతో సోమవారం పట్టణంలోని 'అమ్మ' ఆసుపత్రికి తీసుకొచ్చారు. డ్యూటీ డాక్టర్ రాజ్‌కుమార్ బాలుడిని అడ్మిట్ చేసుకుని చికిత్స ప్రారంభించారు. అయితే, చికిత్స వికటించి బాలుడు ఆసుపత్రిలోనే కన్నుమూశాడు. తమ నిర్లక్ష్యం బయటపడుతుందనే భయంతో, మంగళవారం ఉదయం డ్యూటీ డాక్టర్ రాజ్‌కుమార్ గుట్టుచప్పుడు కాకుండా బాలుడిని అంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి.. బాలుడు అప్పటికే (గంట క్రితమే) మరణించినట్లు తేల్చిచెప్పడంతో ఆసుపత్రి బండారం బయటపడింది.

**నింద తల్లిపై.. ప్రాణానికి వెల 2.50 లక్షలు!**

ఆసుపత్రి యాజమాన్యం తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు అత్యంత హేయమైన వాదనను తెరపైకి తెచ్చింది. బాలుడు ఏడుస్తుంటే తల్లి పాలు ఇచ్చిందని, ఆ పాలు ఊపిరితిత్తుల్లోకి చేరడం వల్లే చనిపోయాడంటూ పసికందును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కన్నతల్లిపైనే నింద మోపే ప్రయత్నం చేసింది. డ్యూటీ డాక్టర్ నిర్లక్ష్యం వల్లే ప్రాణం పోయిందని బంధువులు ఆసుపత్రి ఎదుట భారీ ఆందోళనకు దిగడంతో.. యాజమాన్యం దిగొచ్చింది. అయితే, ఇక్కడ విచారకరమైన విషయం ఏమిటంటే.. పోయిన ప్రాణాన్ని తెచ్చివ్వలేక, చేసేదేమీ లేక పసివాడి ప్రాణానికి 2.50 లక్షల ఖరీదును వెలకట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్ రాజ్‌కుమార్‌ను విధులనుంచి తొలగిస్తామని ప్రకటించి మమ అనిపించారు. కాసుల వేటలో పడి పసిప్రాణాలను బలితీసుకుంటున్న ఇలాంటి ప్రైవేటు ఆసుపత్రులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, కేవలం డబ్బులతో ప్రాణాలను వెలకట్టే సంస్కృతికి చరమగీతం పాడాలని స్థానికులు, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.

# నల్లాలలో చేర్రాలు తీసిన వారిపై చర్యలు తీసుకుంటాం





సర్పంచ్ పుట్లగల్ల యోహాన్, ఉప సర్పంచ్ బాంచ వీరేశం

**కొల్చారం, మే 19,(ప్రజాజ్యోతి ):** నల్లాల నుండి చేర్రాలు తీసిన వారిపై చర్యకు వెనుకాడబోమని సర్పంచ్ పుట్ల గల్ల యోహాన్, ఉప సర్పంచ్ బాంచ వీరేశం లు స్పష్టం చేశారు. మండలంలోని వరిగుంత్తం పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ మంచినీటి సరఫరా ప్రతి ఇంటికి కావాలంటే గ్రామంలో ఇంటింటికి వేసిన మిషన్ భగీరథ నల్లాలలో చేర్రాలు తీసేసిన వారి ఇళ్ల వద్ద తిరిగి చేర్రాలు బిగించినట్లు పేర్కొన్నారు . ఎవరైనా మరోసారి చేర్రాలు తీసినచో వారిపైన చర్యలు తీసుకుంటామని గ్రామ సభలో తీర్మానించినట్లు వారు తెలిపారు. పారిశుద్ధ్యం వీధిలైట్లు పనులు జరిగాయని సభలో తెలిపారు. మహిళా సమైక్య భవనం నిర్మాణం పనులు జరుగు తున్నాయన్నారు . గ్రామంలో హరిజన వాడలో మురికి కలువ నిర్మించుట కొరకు, సీసీ రోడ్ల నిర్మాణాలకై జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు 10 లక్షల రూపా యలు మంజూరు అయ్యాయని ఇట్టి పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమం లో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్య దర్శి శ్రీదేవి, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేగంగా ధాన్యం కొనుగోలు

**26,191 మంది రైతులకు 260.03 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 19 :** జిల్లాలో గతం కంటే అత్యంత వేగంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నా యని , ఎలాంటి అక్రమాలు లేకుండా పారదర్శకంగా రైతుల నుంచి ఇప్పటి వరకు 1,85,688.480 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 37,072 రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి 26,191 మంది రైతులకు 260.03 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత స్పీడ్ అప్ చేసి, అకాల వర్షాల నుండి కాపాడడానికి టర్పాలీను కవర్లను అందుబాటులో ఉంచాలని, మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియను సైతం త్వరిత గతిన చేపట్టాలన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మంగళవాం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏఐ రణరంగంలో.. బీవీఆర్ఐటీ జయభేరి!

**'ఆర్మ్ భారత్' జాతీయ పోటీల్లో విద్యార్థుల సంచలనం**




**నర్సాపూర్, మే 19 (ప్రజాజ్యోతి)** జాతీయ స్థాయి సాంకేతిక రణరంగంలో నర్సాపూర్‌కు చెందిన బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ప్రముఖ గ్లోబల్ సెమీకండక్టర్ దిగ్గజం 'ఆర్మ్ హోల్డింగ్స్' బెంగళూరులో దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్ఠాత్మక "ఆర్మ్ భారత్ ఏఐ చాలెంజ్" పోటీల్లో బీవీఆర్ఐటీకి చెందిన 'అడ్ ఆస్ట్రా' జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుని జాతీయ విజేతగా నిలిచింది. కళాశాల అధ్యాపకులు డాక్టర్ జ్ఞానేశ్వర చారి మార్గదర్శకత్వంలో.. ఈసీఈ మూడో సంవత్సరం విద్యార్థులు చేరాల రోహన్ కుమార్, కార్తీక్ పాకాల కలిసి 'రియల్ టైమ్ ఆబ్జెక్ట్ డిటెక్షన్'పై సరికొత్త సాంకేతికతతో రూపొందించిన ప్రాజెక్ట్ జాతీయ స్థాయి నిపుణుల జేజేలు అందుకుంది. ఎడ్జ్ ఏఐ, ఎంబెడెడ్ సిస్టమ్స్ రంగాల్లో ఈ ఆవిష్కరణ సరికొత్త విప్లవమని నిపుణులు కొనియాడారు. దేశవ్యాప్త వేదికపై కాలేజీ కీర్తిని చాటిన విద్యార్థులను శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ కె.వి.విష్ణురాజు, వైస్ ఛైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే అభినందించారు. కళాశాలలోని అంతర్జాతీయ స్థాయి ల్యాబ్ వసతులే విద్యార్థుల మేధస్సుకు పదునుపెట్టి ఇలాంటి జాతీయ విజయాలకు ఊతమిస్తున్నాయని ఛైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యం రోడ్డెక్కిన రైతులు





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 19:** వెల్దుర్తి మండలం మన్నేవారి జలాల్పూర్ గ్రామ రైతులు ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువ చ్చినప్పటికీ లారీలు అందుబాటులో లేక బస్తాలు రోజుల తరబడి కేంద్రాల వద్దే ఉండి పోవడంతో రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాటా ్లడుతూ, వర్షాకాలం దగ్గరపడుతున్న నేపథ్యంలో ధాన్యం తడిసిపోతుందనే భయంతో తీవ్ర ఆందోళన చెందుతున్నామని తెలిపారు. అధికారులు ఇకనైనా జాప్యం చేయకుండా వెంటనే లారీలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ మరియు ఎస్ఐ రాజు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి సమస్యను త్వరలోనే పరిష్కరి స్తామని హామీ ఇచ్చి నిరసనను విరమిం పజేశారు

# అల్లాదుర్గంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం





అల్లాదుర్గం.. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. మండల పరిధిలోని చిల్వర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మం గళవారం కలెక్టర్ ప్రతిమసింగ్ ప్రారంభిం చారు. సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు కనీస మద్దతు ధర అందించాలని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. రైతులు దళారులను ఆశ్రయిం చవద్దని, పంటను కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని సూచించారు క్వింటాల్కు 2400 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని,. రైతులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా పారద ర్శకంగా కొను గోలు ప్రక్రియ నిర్వహిం చాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. .అల్లాదుర్గం సబ్ డివిజన్ పరిధిలోని టేక్మాల్, రేగోడు, పెద్ద శంకరంపేట, తో పాటు అల్లాదుర్గం మండలాల మొక్కజొన్న రైతులు ఈ అవకా శాన్ని ఉపయోగిం చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కరుణాకర్, పిఏసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, సొసైటీ సీఈవో శివ గౌడ్, సర్పంచ్ శశిధర్ రెడ్డి, నాయకులు అంజా గౌడ్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు కామ్రేడ్ సుందరయ్య!

--నేటి తరం పుణికిపుచ్చుకోవాల్సిన త్యాగస్ఫూర్తి..

--ఘనంగా 41వ వర్ధంతి.. నివాళులర్పించిన సీపీఎం శ్రేణుల



**నర్సాపూర్ మే 19 (ప్రజాజ్యోతి)** భారత కమ్యూనిస్టు ఉద్యమ మహానేత, ప్రజా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు, త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని సీపీఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళు లర్పించి మాట్లాడారు.. సుందరయ్య జీవితాంతం పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం, సమసమాజ నిర్మాణం కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. సామాజిక సమానత్వం, శ్రమజీవుల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రస్తుత సమాజంలో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత ఆయన స్ఫూర్తితో సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగభూషణం, కుమార్, చందర్, రాములు, ఎల్లయ్య, కృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయంగా మందుల సరఫరా

మెదక్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చంద్రకళ



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 19 :** అఖిల భారత ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు 20-05-2026 తేదీన నిర్వహించనున్న బంద్ కారణంగా మెదక్ జిల్లాలోని మెడికల్ షాపులు ఎక్కువగా మూసి వేయబడే అవకాశం ఉంది.ప్రజలకు అవస రమైన అత్యవసర మరియు ప్రాణరక్షక మందుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తరపున ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడింది.అత్యవసర మందులు అవసరమైతే ప్రజలు క్రింది.

**నంబర్లను సంప్రదించవచ్చు:హెల్ప్ డెస్క్ నంబర్లు:**

9440155858

9440025572

9985466335

**డీసీఏ హెల్ప్లైన్ నంబర్:**

1800-599-6968 డ్రగ్స్ ఇన్స్పెక్టర్, మెదక్ జిల్లా: 8333818140 ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జిల్లాలోని ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న అన్ని ఫార్మసీలు మందుల సరఫరాకు అందుబాటులో ఉంటాయి.ప్రజలు ఆందోళన చెందకుండా అవసరమైన సేవలను వినియోగించు కోవాలని మెదక్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చంద్రకళ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతులు యూరియా వాడకం తగ్గించాలి







**సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే19** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యా లయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతులు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్య క్రమంలో భాగంగా వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల, కంది మండలం, సంగారెడ్డి బోధన సిబ్బంది డాక్టర్ నీమా డాక్టర్ బాలచందర్‌లు మంగళవారం కౌడిపల్లి మండ లంలోని మహమ్మ ద్‌నగర్ గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ నీమా మాట్లాడుతూ పంట లలో యూరియా వినియోగాన్ని తగ్గించాలని, రసాయన ఎరువులను అవస రానికి అనుగుణంగా మాత్రమే ఉపయో గించాలని సూచించారు. అలాగే జీవ ఎరువు లు, పశు వుల పెంట వినియోగం మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వల్ల కలిగే ప్రయో జనాలను రైతులకు వివరించారు. డాక్టర్ బాలచంద్ మాట్లాడుతూ పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి ఆదా పద్ధతులు మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాల సాగుపై రైతులకు అవగాహన కల్పిం చారు. అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావంతి మార్కెట్లో లభిస్తున్న పచ్చిరొట్ట మొక్కల రకాలు పామ్ ఆయిల్ పంట సాగు విధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి యాదవ్ ఉప సర్పంచ్ పోచయ్య, పంచాయతీ కార్యదర్శి, రాజు సీఈఓ, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు రవీంద్రభారతిలో ఘన సన్మానం

**మెదక్ జిల్లా పెద్దశంకరంపేటకు చెందిన విద్యార్థిని నాందేడ్ పావనికి ప్రత్యేక ప్రశంసలు...**




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి;** ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హైదరా బాద్‌లోని రవీంద్రభారతి వేదికగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. 600 మార్కులకు గాను 560కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలు, మెడల్స్‌తో సత్కరించారు. ఐ ఫౌండేషన్ ఫౌండర్ సూతరపు రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చామల కిరణ్ కుమార్ రెడ్డి, కోదండరాం హాజరై విద్యార్థులను అభి ,నందించారు. వారు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా పెద్దశంకరంపేట గ్రామానికి చెందిన నాందేడ్ పావని, తండ్రి నాందేడ్ దుర్గయ్య కుమార్తె [illegible] జేసీ బాలికలు కొల్చారం స్కూల్లో 560కి పైగా మార్కులు సాధించిన ఆమెను సభలో ప్రత్యేకంగా అభినందిం చారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి పట్టుదలతో ఉన్నత ఫలితాలు సాధిం చడం పట్ల అతిథులు ప్రశంసలు కురిపిం చారు. కార్య క్రమంలో మాట్లాడిన అతిథులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ ఉందని, వారికి సరైన ప్రోత్సాహం అందితే మరింత ఉన్నత స్థాయికి చేరుకుం టారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు విద్యలో ముందుకు రావడం ఆనందకరమని తెలిపారు. ఈ కార్య క్రమంలో పలువురు విద్యావేత్తలు, తల్లిదం డ్రులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని విద్యా ర్థులను అభినందించారు..

## వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రక్షణకు ప్రత్యేక చర్యలు

**తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 19:** తూప్రాన్ మండలంలో వర్ష సూచనలు ఉన్న నేపథ్యంలో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులు, రైతులకు కీలక సూచనలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం వర్షానికి తడవకుండా తార్పు లు, కవర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే రైతులు తమ వడ్లను నిర్లక్ష్యం చేయకుండా సురక్షి తంగా భద్రప రుచుకోవాలని, వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రా ల్లో అధికారులు నిరంతరం పర్యవే క్షణ కొనసాగి స్తూ, రైతు లకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్త కుండా కొనుగోలు ప్రక్రియను వేగవం తంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ స్పష్టం చేశారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గానికి మంత్రి కీలక సందేశం

**మంత్రి వివేక్‌ను కలిసిన తూప్రాన్ మార్కెట్ కమిటీ ప్రతినిధులు**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 19:** హైదరాబాద్‌లో మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిను తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కీర్తన విట్టల్ రెడ్డితో పాటు నూతన పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా లారీలు, హమాలీల కొరత వల్ల కొనుగోళ్లు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు సమస్య వచ్చిన వెంటనే స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపేలా మార్కెట్ కమిటీ సభ్యులు పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గంగుమళ్ల ఎల్లక్షన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మామిళ్ళ కృష్ణ ముదిరాజ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ధాన్యం నిల్వలు, రవాణాపై అధికారులతో సమీక్ష

**జిల్లా అదనపు కలెక్టర్ ఎమ్ నగేష్**



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 19:** మెదక్ జిల్లా పరిధిలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లా అదనపు కలెక్టర్ ఎమ్ నగేష్ తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని యావాపూర్ పీపీసీ కేంద్రం మరియు సాయినాథ్ రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్ల పురోగతి, నిల్వలు, రవాణా సౌకర్యాలు, రైతులకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ధాన్యం తరలింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ఉన్నటువంటి ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**41 కిలోల కంటే ఎక్కువ తూకం వేస్తే చర్యలు**

**లోడింగ్, అన్ లోడింగ్ త్వరగా కావాలి సరిపడా ట్రక్ లు ఉన్నాయి మిల్ ల దగ్గర ఆలస్యం కావద్దు**


**ప్రతీ కేందాన్ని పర్యవేక్షించండి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**ప్రజా జ్యోతి రేగోడు (మే 19):** మండల కేంద్రమైన రేగోడులో ని అన్ని వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ తనకి చేశారు. సివిల్ సప్లై, రవాణా, డి ఆర్డీ ఓ, సహకార తదితర శాఖల అధికారులు అలాగే కేంద్ర నిర్వాహకులు సమన్వయముగా పని చేయడం తో పాటు అధికారులు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షణ లు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి అయ్యేలా బాధ్యత వహించాలని జిల్లా కలె క్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. మంగళవారం రేగోడు మండలంలో ఏర్పాటు చేసిన మహిళా సమైక్య,పిఏసిఎస్ ధాన్యం కొను గోలు కేంద్రాన్ని... కలెక్టర్ అసస్మికం గా సందర్శించి ధాన్యం కొనుగో లు ప్రక్రియ, లోడింగ్,ట్యాబ్ ఎంట్రీ ని పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నీ కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు ప్రభుత్వ నిబంధన లకు అనుగుణంగా కొనుగోలు కావాలని... 41 కేజీ కంటే ఒక్క గింజ ఎక్కువ తూకం వేసిన చర్యలు తప్పవని రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా అధికారులు వివరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సరిపడా హమాలీ లని పెట్టుకొని కాంట ప్రక్రియ త్వరగా కావాలని...ప్రతీ కేంద్రానికి సరిపడా ట్రక్ లను ఏర్పాటు చేశామని... ఆలస్యం చేయకూడదని.... వెంట వెంటనే కాంట అయిన ధాన్యం ట్రక్ లోకి లోడింగ్ చేపించాలన్నారు. అలాగే ట్యాబ్ ఎంట్రీ కూడా ఎప్పటికప్పుడు కావాలని... పెండింగ్ లో పెట్టకూడదన్నారు. మిల్లర్లు కూడా సరిపడా గోదాం లను ఏర్పాటు చేసుకొని....ట్రక్ లు రాగానే.. న్ లోడింగ్ త్వరగా చేసుకోవాలని... కొనుగోలు కేంద్రాలలో ఉండే ధాన్యం త్వరగా మిల్ లకు చేరేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎమ్మార్వో దత్తారెడ్డి, ఎంపీడీవో సీతారామమ్మ ,ఏపిఎం సాయిలు ఎస్సై పోచయ్య ,మాజీ కో ఆప్షన్ చోటు మియా తదితరులు పాల్గొన్నారు

# ఇండ్ల గణన ప్రక్రియ పారదర్శకంగా కచ్చితంగా జరగాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**ప్రజా జ్యోతి రేగోడు (మే 19):**జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. రేగోడ్ మండలకేంద్రం లోనీ కొత్వాన్ పల్లి లో జరుగుతున్న ఇండ్ల గణన ప్రక్రియ ని మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ ఎన్యూమారేటర్లను ఉద్దేశిం చి మాట్లాడుతూ.. ఇంటింటి సర్వే సక్రమంగా, పారదర్శకంగా జరిగేలా చూడటం ఎన్యుమరేటర్ల ప్రధాన బాధ్యత అని తెలిపారు. నిర్దేశిత నిబంధనల ప్రకారం.. మొబైల్ యాప్ ద్వారా స్పష్టమైన, కచ్చితమైన వివరాలను సేకరించాలాన్నారు. మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల గణన నిర్వహిస్తారని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు. అందరి వివరా లు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. ఎండాకాలం నేపథ్యంలో ఓ ఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ వెంట తీసుకువెళ్లాలని సూచించారు. ప్రజలు కూడా ఎన్యూమరేటర్లు అడిగే ప్రశ్నలకు ఎలాంటి దాపరికం లేకుండా ఖచ్చితమైన సమాధానాలు చెప్పాలని.... దీనివల్ల ప్రభుత్వానికి సరైన లెక్కలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో దత్త రెడ్డి, ఎస్సై పోచయ్య ఎంపీడీవో సీతారామమ్మ తదితరులు ఉన్నారు.

## అదనపు గోదాముల ఏర్పాటు తో వేగవంతం కానున్న ధాన్యం కొనుగోళ్లు



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 19 :** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు కీలక చర్యలు చేపట్టారు. రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన వడ్లను త్వరితగతిన తరలించేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు లక్ష్మీ రైస్ మిల్, వెల్దుర్తికి సంబంధించిన ఐకేపీ గోదామును కిరాయికి తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై వెల్దుర్తి గ్రామంలోని కొనుగోలు కేంద్రాల నుంచి ట్రాక్టర్ల ద్వారా నేరుగా గోదాముకు వడ్ల తరలింపు చేపడితే కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం వేగంగా ఖాళీ అవుతుందని తెలిపారు. అంతేకాకుండా తూప్రాన్ మండలం రామాయంపల్లి గ్రామంలో మరో గోదామును కూడా వెల్దుర్తి మండల రైతుల ధాన్యం నిల్వ కోసం ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయంతో కొనుగోలు కేంద్రాలపై ఒత్తిడి తగ్గి, ధాన్యం నిల్వ, రవాణా ప్రక్రియ మరింత వేగవంతం కానుందని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.రైతులు కూడా సహకరించి వడ్ల తరలింపును వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్‌తో పాటు ఆర్ఐ నర్సింగ్ యాదవ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మెదక్ కాంగ్రెస్ నూతన కమిటీల నియామకం



**టీపీసీసీ ఉత్తర్వులు** మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా సరికొత్త కమిటీలను టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. యోజకవ ర్గంలోని పలు మండల, టౌన్ నూతన అధ్యక్షులను నియమిస్తూ అధిష్టానం మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా రామాయంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బండారి మహేందర్ రెడ్డి,రామాయంపేట టౌన్ అధ్యక్షురాలిగా చింతల స్వప్నను నియమించారు. అలాగే మెదక్ టౌన్ ప్రెసిడెంట్‌గా ఎం. గంగాధర్, నిజాంపేట మండల అధ్యక్షుడిగా ఎల్దుర్తి వెంకటేష్ బాధ్యతలు చేపట్టనున్నారు. వీరితో పాటు మొత్తం 8 మందికి కీలక బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, నాయకులు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని టీపీసీసీ పిలుపునిచ్చింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, సమన్వయంతో ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

# అత్యంత నాణ్యమైన సిమెంట్ భారతి సిమెంట్







- చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ వట్టె నాగేశ్వర్ రావు

**కౌడిపల్లి ప్రజా జ్యోతిమే 19** సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా వికాట్ గ్రూపుకి చెందిన భారతి సిమెంట్ ఎదుగుతున్నదని , వికాట్ గ్రూప్ కంపెనీస్ ప్రపంచంలో 12 దేశాలలో విస్తరించి ఉన్నాయని ఆ సంస్థ చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ వట్టె నాగేశ్వరరావు తెలిపారు. కౌడిపల్లి లో నందిని ట్రేడర్స్ ఆధ్వర్యంలో తాపీ, సెంట్రింగ్ మేస్త్రీలు కార్మికులతో సమావేశం నిర్వహించి భారతి అల్ట్రా ఫాస్ట్ సిమెంట్ పై అవగాహన కల్పించడం తోపాటు కార్మికులకు రూ 1లక్ష ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ లో లభించే ఇతర సిమెంట్ తో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్ తో నిర్మాణ ప్రక్రియ చాల వేగవంతంగా పూర్తవుతుందాని తెలిపారు. అల్ట్రాఫాస్ట్ తో ముఖ్యంగా స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జిలు మరియు రహదారులకు సరైన ఎంపిక అని పేర్కొన్నారు. మార్కెట్లో లభించే ఇతర సిమెంట్లతో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్ రూ 20 అధికంగా ఉంటుందని, వినియో గదారులు ధర చూడవద్దని నాణ్యతను చూసి వినియోగించాలని తెలిపారు. అనంతరం నందిని ట్రేడర్స్ యజమాని రాగుల భూమయ్య పటేల్ మాట్లాడుతూ భారతి సిమెంట్ ఎంత ఉత్తమమైనది అన్నారు. సర్వీస్ చాలా ఫాస్ట్గా ఉంటుందని మరియు భారతి సిమెంట్ అధికంగా సేల్స్ అవుతున్నదని చెప్పారు. భారతి సిమెంట్ వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందచేస్తామని స్లాబ్ కాంక్రీట్ సమయంలో నిపుణులైన భారతి సిమెంట్ ఇంజనీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయ పడవుతారని తెలియచేశారు. ఇంటి నిర్మాణంలో తీసుకోవాలిసిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా 60మంది తాపీ, సెంట్రింగ్ మేస్త్రీలు, కార్మికులకు రూ 1లక్ష ఉచిత ప్రమాద బీమా పత్రాలను ఆ సంస్థ చీఫ్ మేనేజర్ నాగేశ్వర్రావు అందచేశారు. ఈ సమావేశంలో సేల్స్ ఆఫీసర్ గంగాధర్ , భారతి సిమెంట్ డీలర్ రాగుల భూమయ్య పటేల్, మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రశాంత్, మాజీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, జావీద్, శ్రీనివాస్, తాపీ, సెంట్రింగ్ మేస్త్రీలు, కార్మికులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతోనే అక్రమాలకు అడ్డుకట్ట!

నర్సాపూర్ చెక్‌పోస్టును తనిఖీ -- ఎస్పీ శ్రీనివాసరావు




**నర్సాపూర్ మే 19 (ప్రజాజ్యోతి)** బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లాలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు నర్సాపూర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును, భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. సరిహద్దు దాటే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రికార్డులను పక్కాగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహించే పోలీసులు ముందస్తు జాగ్రత్తగా తప్పనిసరిగా రిఫ్లెక్టివ్ జాకెట్లు, ట్రాఫిక్ బ్యాటన్స్ ధరించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా రక్షణే ధ్యేయంగా రాత్రింబవళ్లు శ్రమిస్తున్న పోలీసులకు చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఇచ్చి ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ తనిఖీల్లో ఎస్పీ వెంట సీఐ జాన్ రెడ్డి, సందీప్ రెడ్డి, ఎస్ఐ రంజిత్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తుల చర్య: గడ్డి మోపులు,మోటార్ కేబుల్ దగ్ధం,వరి పొలానికి నష్టం



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 19:** శివ్వంపేట మండల పరిధిలోని దంతాన్ పల్లి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో రైతులకు చెందిన గడ్డి మోపులు,మోటార్ కేబుల్ దగ్ధమయ్యాయి.వరి పొలానికి కూడా నష్టం వాటిల్లింది.గ్రామానికి చెందిన రైతు వికుల్ల పెంటయ్యకు చెందిన సుమారు 100 గడ్డి మోపులు స్టార్టర్, మోటార్ కేబుల్ కాలిపోయాయి.గొల్ల నాగరాజుకు చెందిన అర ఎకరం వరి పొలం, గొల్ల శ్రీశైలంకు చెందిన సుమారు 60 గడ్డి మోపులు అగ్నికి ఆహుతయ్యాయి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గజేంద్రుల మమతా నర్సింలు సంఘటనా స్థలానికి వెళ్లి బాధిత రైతులను పరామర్శించారు. నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బ్లాక్ లిస్ట్ లో మరో నాలుగు మిల్లులు

**కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్‌లో పాల్గొనకుండా మిల్లర్ల అలసత్వం పై కలెక్టర్ చర్యలు కుల్చారం మండలం లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ కోనాపూర్, వేణుగోపాల స్వామి బిన్నీ మోడరన్ రైస్ మిల్ శివ్వాయపల్లి, ఎంఎస్ శ్రీ శ్రీనివాస మోడరన్ బిన్నీ రైస్ మిల్ గోమారం, శ్రీ మాతా ట్రేడింగ్ కో, దౌంతి**

**మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్( ప్రజాజ్యోతి ) మే 19 :** ధాన్యం సేకరణ మరియు కస్టమ్ మిల్లింగ్ (సీఎంఆర్ ) లో అలసత్వం వహించినందుకు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మరో నాలుగు రైస్ మిల్లులను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చారు. ప్రభుత్వానికి కేటాయించిన ధాన్యాన్ని సకాలంలో దిగుమతి చేసుకోని మిల్లులపై ఈ కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. మార్కెటింగ్ సీజన్ 2025-26 (యాసంగి) సందర్భంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించేందుకు అన్ని రైస్ మిల్లర్లు పీపీసీల నుండి ధాన్యాన్ని దిగుమతి చేసుకొని కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్‌లో తప్పనిసరిగా పాల్గొనాలని పలు మార్లు ఆదేశాలు జారీ చేయబడ్డాయని మిల్లింగ్ ఆపరేషన్లో తప్పనిసరిగా పాల్గొనాలని పలుమార్లు వెల్లడించిన మిల్లర్లు ఆ మాటలు పెడచెవిని పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని దృష్టిలో పెట్టుకుని కుల్చారం మండలంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ కోనాపూర్,వేణుగోపాల స్వామి బిన్నీ మోడరన్ రైస్ మిల్ శివ్వాయపల్లి, ఎంఎస్ శ్రీ శ్రీనివాస మోడరన్ బిన్నీ రైస్ మిల్ గోమారం, శ్రీ మాతా ట్రేడింగ్ కో, దౌంతి. శివారు పీపీసీల నుండి కేటాయించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోవడం గమనించబడినది. దీనివల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి మరియు ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో, సంబంధిత జి.ఓ నిబంధనల ప్రకారం పై రైస్ మిల్లులను పాడి ప్రొక్యూర్‌మెంట్ మరియు కస్టమ్ మిల్లింగ్ ఆపరేషన్స్ నుండి తక్షణ ప్రభావంతో బ్లాక్ / బ్లాక్‌లిస్ట్ చేయడం జరిగినది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆయా రైస్ మిల్లులకు ఎటువంటి ధాన్యం కేటాయింపు చేయబడవని వెల్లడించారు.

## విధుల్లో క్రమశిక్షణ ముఖ్యం: ఎస్పీ



**నర్సాపూర్, మే19(ప్రజాజ్యోతి)**పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో క్రమశిక్షణ పాటిస్తూ, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం ఆయన నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను, పెండింగ్ కేసుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పరిష్కారానికి ప్రతి శుక్రవారం తనను నేరుగా కలవవచ్చని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సీఐలు జాన్ రెడ్డి, సందీప్ రెడ్డి, ఎస్సై రంజిత్ రెడ్డి ఉన్నారు.

# " 22 మందికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ





' **మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రజా జ్యోతి రామాయంపేట మే 19** రామాయంపేట మున్సిపాలిటీలో రైతు వేదికలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ. ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తూ మెదక్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ... ఎమ్మెల్యేగా మాత్రమే కాకుండా (మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్) ద్వారా కూడా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగి స్తున్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయన నాయకత్వంలో మెదక్ నియోజకవర్గం వేగంగా అభివృద్ధి దిశగా పయనిస్తోంది. మెదక్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించిన డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు... ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని పలువురు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అంద జేశారు. ఆయన పర్యటన సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. యువత, మహిళలు, రైతులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడిపై అపారమైన ప్రేమాభిమానాలు వ్యక్తం చేశారు. రామాయంపేట మండలంలో 22 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనాన్ని కలిగించింది. లబ్ధిదారులు మాట్లాడుతూ... "డాక్టర్ రోహిత్ రావు పేదల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే స్పందించే నాయకుడు" అని ప్రశంసిం చారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలంగాణ రాష్ట్రంలో అత్యంత చురుకైన అభివృద్ధి దృక్పథం కలిగిన ప్రజానాయకుల్లో ఒకరిగా ఎదుగుతున్నారు. గ్రామీణాభివృద్ధి, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్యం, వైద్య సహాయం, పేదల సంక్షేమం వంటి రంగాల్లో ఆయన చేస్తున్న సేవలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయి. ఎంఎస్ఎస్ఓ ద్వారా వేలాది కుటుంబాలకు వివిధ రకాల సహాయ కార్యక్రమాలు అందుతున్నాయి. పేద విద్యార్థులకు సహాయం, అత్యవసర వైద్య సేవలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎస్ ఎస్ ఓ ఎం ప్రజలకు ఆశాకిరణంగా మారింది. ఒకప్పుడు అభివృద్ధికి దూరంగా ఉన్న మెదక్... నేడు డాక్టర్ రోహిత్ రావు నాయ కత్వంలో వేగంగా ముందుకు సాగుతోంది. రోడ్లు, తాగునీటి ప్రాజెక్టులు, గ్రామీణ మౌలిక వసతులు, ప్రజా సంక్షేమ పథకాల అమలు వంటి కార్యక్రమాలతో మెదక్ రూపురేఖలు మారుతున్నాయని ప్రజలు. భిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతూ మెదక్‌ను తెలంగాణలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో డాక్టర్ రోహిత్ రావు పనిచేస్తున్నారని స్థానిక ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో మెదక్ నియోగ వర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజ్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్ కౌన్సిలర్ల గజవాడ నాగరాజు బైరం స్వప్న కుమార్ పుట్టి సందీప్ దేవుని రంజిత్ కో ఆప్షన్ సభ్యులు దే.మే. యాదగిరి మొహమ్మద్ గౌస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డిచింతల స్వామి చింతల యాదగిరి పోచమ్మ గణేష్ దాకిస్వామి బండారి మహేందర్ రెడ్డి మోబిన్ విప్లవ్ కుమార్ సాగర్ హనుమంతు గొల్లిపర్తి యాదగిరి చిలుక స్వామి చిలుక విరాట్ భాను దేవుని నరేష్ గణేష్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## రైతులు నష్టపోవద్దు

రైతులు నష్టపోవద్దు,వానకాలం ముంచుకొస్తుంది, కొనుగోలు కేంద్రా ల నుంచి వెంటనే ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకోవాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని చుంచనకోటలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యేకు రైతులు తమ బాధలు ఏకరువు పెట్టారు. కొనుగోలు కేంద్రంలో సరైన సదుపాయాలు, టార్పాలిన్లు అందుబాటులో లేకపోవడం వల్ల నిల్వ ఉంచిన వడ్లు చెదలు పడుతున్నాయని వాపోయారు. నెలరోజులుగా ధాన్యం పోసినా మిల్లులకు తరలించడం లేదని పలువురు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వర్షాలు వస్తే పంట మొత్తం తడిచిపోతుందని ఎమ్మెల్యే ఎదుట రైతులు కన్నీరుమున్నీరుయ్యారు. దీంతో ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతితో పాటు ఇతర అధికారులకు ఫోన్ చేసి రైతులకు ఎలాంటి నష్టం జరగడానికి వీల్లేదని, ధాన్యాన్ని సెంటర్ల నుంచి వెంటనే తరలించాలని కోరారు. ప్రజాసమస్యలపై తక్షణమే స్పందించి అన్నదాతకు అండగా నిలిచిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి రైతులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, అంకుగారి శ్రీధర్‌రెడ్డి అనంతుల మల్లేశం, వీరబత్తిని సదానందం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ను కలిసిన టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కో-ఆర్డినేషన్ కమిటి సభ్యులు

**హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ సెక్రటరీ లింగ్య నాయక్ ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎలక్షన్ కమిషన్ కో–ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ పులిపాటి రాజేష్ కుమార్ మరియు సభ్యులు కలవడం జరిగినది.ఇటీవల రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి చుడి బజార్ లోని ఈసీఐఎల్ ఇంజనీర్లచే ఈవీఎం లను చెకింగ్/ఎఫ్ ఎల్ సి ప్రక్రియ ప్రారంభించడం జరిగినది.రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ మరియు కార్పొరేషన్ ఎలక్షన్ కోసంఉపయోగించునున్న ఈ ఓ2 మోడల్ ఈవీఎం మాషింలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారురాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బ్యాలెట్ ఓటింగ్ విధానానికే ప్రాధాన్యం ఇస్తుందని తెలపడం జరిగినది,

# మెదక్ సెగ్మెంట్‌లో అధ్యక్షుల నియామకం

పార్టీ పటిష్టం చేయడానికే గాంధీ భవన్ నుండి ఉత్తర్వులు

ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ స్పష్టం

ఆరు మండలాలు రెండు టౌన్ల నూతన అధ్యక్షుల వెల్లడి

**మెదక్ (ప్రజాజ్యోతి) మే 19 :** డా మైనంపల్లి రోహిత్ ఎమ్మెల్యే సూచనల మేరకు మెదక్ నియోజకవర్గంలో కొత్త మండల, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకమైంది. గాంధీ భవన్‌లో కీలక రాజకీయ పరిణామంగా, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మెదక్ నియోజకవర్గానికి చెందిన కొత్త మండల మరియు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులను తక్షణ అమలుతో నియమించారు. ఈ నియామకాలు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచనలు, సంస్థాగత దూరదృష్టి మరియు పార్టీ బలోపేతానికి ఆయన తీసుకుంటున్న చర్యల మేరకు చేపట్టబడిన వన్నారు . గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత శక్తివంతం చేయడం, కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించ డం మరియు ప్రజలతో పార్టీ అనుబంధాన్ని మరింత బలపరచడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశమని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. డా. మైనంపల్లి రోహిత్ నాయకత్వంలో మెదక్ నియో జకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, ఈ నియామకాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపనున్నాయని నాయకులు, కార్యకర్తలు అభిప్రా యపడుతున్నారు. కొత్తగా నియమితులైన మండల మరియు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మెదక్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. నాగరాజు, హవేలీ ఘన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు -- జి. కిరణ్ గౌడ్, పాపన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరెంధర్ గౌడ్, మెదక్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మందు గుల గంగాధర్,చిన్న శంకరంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్ నాయక్, రామాయంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి, రామాయంపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతల స్వప్న, నిజాంపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్దుర్తి వెంకటేష్ ల నియామకాలకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆమోదం తెలుపగా, డా. మైనంపల్లి రోహిత్ ఎమ్మెల్యే నాయకత్వంలో మెదక్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

